


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 06 ఏప్రిల్ 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


### చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించే సత్తా

## బీజేపీకే ఉంది

### రైతు ధర్నాలో ఎంపీ అరవింద్

నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్): నిజాంషూగర్ ఫ్యాక్టరి, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించే సత్తా కాంగ్రెస్‌కు లేదని, బీజేపీ యే చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తుం దని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్ర్రవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు ధర్నాను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా జిల్లాకు సం బంధించిన నిజాం షూగర్ ఫ్యాక్టరి, సారంగా పూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించే సత్తా వారికి లేదని, తామే ఆ ఫ్యాక్టరీలను తెరిపిస్తామన్నారు.


వివరాలు 3లో


### బిఆర్ఎస్ నేతల వేధింపులు తట్టుకోలేక

## చిట్ ఫండ్ మేనేజర్ ఆత్మహత్య

### నా ఆత్మహత్యకు కారణం నేతలే నంటూ ఆడియో రిలీజ్

పరకాల ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) పరకాల పట్టణ కేంద్రంలో సోమనాథ్ చిట్ ఫండ్ మేనేజర్ ధూమాల బాబూరావు నా ఆత్మహత్యకు బి ఆర్ ఎస్ నేతలే కారణమంటూ ఒక సంచలన ఆడియో రిలీజ్ చేస్తూ లెటర్లు రాసి గురువారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వారిని హుటా హుటిన వారి కుటుంబ సభ్యులు పరకాల పట్టణ కేంద్రంలోని సంతోష్ హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. వారి పరిస్థితి విషమంగా ఉంది అని వైద్యులు తెలిపారు. చిట్ ఫండ్ మేనేజర్ రిలీజ్ చేసిన ఆడియో,లెటర్ల వారి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.



బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి లా వేధింపులు తట్టుకోలేక నేను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని నాచావుకు కారణం ఈ నేతలే అంటూ లెటర్ లో మరియు ఆడియోలో తెలపడం జరిగింది. గతంలో జీరో పెట్టుబడితో సోమనాథ్ చిట్స్ చైర్మన్ గా నాగుర్ల వెంకటేశ్వర్లు వ్యవహరించారని, 9కోట్ల 11,85,394 రూపాయలు నాకు నాగుర్ల వెంకటేశ్వర్లు బండి సారంగపాణి లా వద్ద నుండి రావాలని మేనేజర్ ఆరోపణలు చేస్తూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది .బాధితుల ఒత్తిడితో, బీఆర్ఎస్ నాయకులు చంపుతారని బెదిరింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని వారి దగ్గర ఉన్న కోట్ల రూపాయలు వసూలు చేసి సోమనాథ్ చిట్ ఫండ్ లో చిట్టీలు కట్టిన బాధితులకు అందజేయా లని నా కుటుంబానికి న్యాయం చేయాలని బి ఆర్ ఎస్ నేతలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కి మరియు దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ.కి మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు.కు అదేవిధంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి వరంగల్ పోలీస్ కమిషనర్ కి పరకాల ఏసీపీకి కి పరకాల సిఐ కి విన్నవించుకుంటూ ఆడియో రిలీజ్ చేయడం జరిగింది. సోమనాథ్ చిట్ ఫండ్ మేనేజర్ బాబురావు భార్యను భర్త ఆత్మహత్యపై వివరణ కోరగా..నిన్న మధ్యాహ్నం గంటపాటు పేపర్‌లో చాలా సేపు రాశాడని, డబ్బులు గురించి ఫోన్లో మాట్లాడుతూ ఇబ్బంది పడ్డాడని గత కొంతకాలం నుంచి నాగుర్ల వెంకన్న బండి సారంగపాణిలకు సంబంధించిన వ్యక్తి నాగరాజు చంపుతానని బెదిరింపులకు గురి చేస్తూ వేధించేవాడని వారు తెలియజేశారు. నా భర్త ఆత్మహత్యకు కారణమైన ఈ ముగ్గురు నేతలపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మా కుటుంబానికి చిట్ ఫండ్ బాధితులకు న్యాయం చేయాలని . వారు వేడుకుంటున్నారు. .

## నయీంనగర్ బ్రిడ్జి కూల్చివేత

### పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే నాయిని

హన్మకొండ నయీం నగర్ నాల వద్ద ప్రారంభమైన పాత వంతెన కూల్చివేత పనులు



వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (నినాదం న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గం లోని హన్మకొండలో ఎన్నో సంవత్సరాలుగా నయీమ్ నగర్ పెద్ద మోరి నిర్మాణం గురించి ఎదురుచుస్తున్నా నయీం నగర్ ప్రజల కల సాకారమైంది శనివారం 50 ఏండ్ల తర్వాతా కొత్త వంతెన నిర్మాణం కానుందని,ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతే సమీప ప్రజలు వరద ముంపు నుంచి బయటపడే అవకాశం ఉందని, నాళాలు ఆక్రమణకు గురి కావడంతో వర్షాకాలంలో వరద భీభత్సంతో రెండు పర్యాయాలు హన్మకొండ నగరం మునిగి పోయిందని,

దీని వల్ల ప్రజలు ఆర్థికంగా మానసికంగా క్రుంగిపోయారని, అయినా కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా నయీం నగర్ బ్రిడ్జ్ కు శాశ్వత పరిశ్కారజం చూపలేక పోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వర్షాకాలం వరదల సందర్భంగా నాల ఇరువైపులా కాలనీల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.వర్షాకాలం రాక ముందే మూడు నెలల లోపే పనులు పూర్తి చేసేలా అధికారులను చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, పట్టుదల ఉంటె సాధించలేనిది ఏమి లేదని, గత ప్రభుత్వ పాలకులు పజలను పట్టించుకోలేదని, అభివృద్ధి విస్మరించారని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి. అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ టి అశోక్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చాడ స్వాతి రెడ్డి, వేముల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటం రవీందర్, పులి రాజు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, తోట వెంకట రాజ్ కుమార్, నాయకులు నలుబోల సతీష్, వి రాజు, నల్ల సత్యనారయణ, బంక సంపత్ యాదవ్, పల్లకొండ సతీష్, నల్ల మహాత్మ, అంబేద్కర్ రాజు, డివిజన్ అద్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్ సేవలు

## చిరస్మరణీయం


04లో


వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



## జగ్జీవన్ రామ్‌కు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నివాళి



**పాలేరు ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)** : కూసుమంచి మండలం భారత తొలి ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని పాలేరు లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు.

**పార్టీ శ్రేణులతో సమావేశం**

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమావేశమై ముచ్చటించారు. అందరి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు.

**పొంగులేటి యువసేన కబడ్డీ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ**

జీళ్ళ చెరువులో శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈ నెల 14, 15, 16 వ తేదీలలో నిర్వహించనున్న పొంగులేటి యువసేన కమిటీ కబడ్డీ పోటీల బ్రోచర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పాలేరులోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు నిర్వాహకులతో మాట్లాడారు. విజయవంతంగా పోటీలు నిర్వహించాలని సూచించారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**రామగిరి ఏప్రిల్ 05 (నినాదం న్యూస్)**: సెంటనరీ కాలనీలోనీ మసీదులలో శుక్రవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం లకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, కళాధర్ రెడ్డి, సురేష్ బాబు, దొంతుల సురేష్, మేకల మారుతి, తీగల శ్రీధర్, ముజీబ్, ఆభరాలి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి మృతి...



**కోదాడ,ఏప్రిల్ 5.(నినాదం న్యూస్)**: అనారోగ్యంతో బాధపడుతూ, ఒంటరి జీవితం గడుపుతూ జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి చెం దిన సంఘటన అనం తగిరి మండలం వెంకట్రాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... వెంకటాపురంకి చెందిన చిట్యాల చంద్రమౌళి (55) గత కొన్ని రోజులుగా బీపీ, షుగర్ తో బాధపడుతూ ఒంటరి జీవనం గడుపుతున్నాడు. జీవితంపై విరక్తి చెందిన ఆయన ఈనెల 2న ఇంట్లో పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు . సూర్యాపేట జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లుగా తెలిపారు మృతుడి కొడుకు మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు.

# ఇల్లంతకుంటలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**దళిత జాతిలో పుట్టిన ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్.**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం ప్రవీణ్.**



**జమ్మికుంట,ఏప్రిల్ 5( నినాదం న్యూస్)**: భారతదేశంలోని షెడ్యూల్ కులాల,అణగారిన వర్గాల హక్కులతో పాటు అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు..ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ దేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే అసమానతలు అవమానాలు ఎన్నో ఎదుర్కొని వాటికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన దళితరత్నం బాబు జగ్జీవన్ రావు అని అన్నారు.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం దళిత సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి దళితులందరికీ విముక్తి కలిగించడానికి నిత్యం పోరాటం చేసిన దళిత మేధావి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నం ప్రవీణ్ తెలిపారు.. 27 ఏళ్ల వయసులోనే ఎమ్మెల్యేగా చట్టసభల్లో అడుగు పెట్టి అంచలంచెలుగా ఎదుగుతూ అనేక పదవులు చేపట్టి ఎమ్మెల్యే నుంచి ఉప ప్రధానమంత్రి వరకు దేశానికి గొప్ప సేవలందించిన చిరస్మరణీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని గుర్తు చేశారు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి ,వంగ రామకృష్ణ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలు పార్లమెంటేరియన్ గా పనిచేసి ప్రపంచ రికార్డు తన సొంతం చేసుకున్న గొప్ప నాయకుడు ఈ ప్రపంచంలో బాబు జగజీవన్ రావు ఆ గౌరవం దక్కిందని అన్నారు.. అసమానతలు రూపు మాపడంలో సమన్యాయం కోసం జనమందరినీ చైతన్య పరుస్తూ అనేక సంస్కరణలు తీసుకొచ్చి సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వారి ఆలోచనలు మేధోశక్తి ఇప్పటి విద్యార్థులు యువకులు ఆచరించి సమ సమాజ బాగు కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం దోహదపడాలని పాటుపడాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది కుమార్, వంగ రామకృష్ణ, మేకల సురేష్, రాజేశం, సంతోష్, రఘు బాబు, కుమార్, అజయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

## అవినీతికి అండగా నిలిచిన సిపిఎం, బిజెపి కౌన్సిలర్లు: సిపిఐ ఖండన



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 ( నినాదం న్యూస్)** అమరచింత మున్సిపల్ చైర్మన్ అవినీతికి సిపిఎం, బిజెపి కౌన్సిలర్లు అండగా నిలవడం వల్లే, చైర్మన్ వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, మోష విమర్శించారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అమరచింత మునిసిపాలిటీకి వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ. 18 కోట్లు మంజూరి కాగా,రూ. 9 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. దీనికి చైర్మన్ వైస్ చైర్మన్ కారణమని ఆరోపణలు ఉన్నాయన్నారు. వారిని గద్దదించేందుకు ఫిబ్రవరి 16న సిపిఐ, బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం లకు చెందిన 6 మంది కౌన్సిలర్లు కలెక్టర్కు అవిశ్వాసం నోటీసు అందజేయగా, ఏప్రిల్ 4వ తేదీన అవిశ్వాసంపై ఓటింగ్కు సమావేశం పెట్టారన్నారు. అన్నారు. అవిశ్వాసం నోటీసు పై సంతకం చేసిన సిపిఎం, బిజెపికి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు సమావేశానికి రాలేదన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న చైర్మన్ వైస్ చైర్మన్ వారిని రాకుండా కుట్ర చేశారన్నారు. ఈవైఖరిని సిపిఐ ఖండిస్తోంది అన్నారు. అవినీతిపరులకుబుద్ధి చెప్పాలని కోరారు. నాయకులు కళావతమ్మ, మోష, గోపాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జగ్జీవన్ రామ్ ఆశయా సాధనకు**

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)** :స్వాతంత్ర్య ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించడంతోపాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధన దిశగా ప్రతిఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్అన్నారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ ఆవరణలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం నగేష్‌తో కలిసి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీడీడబ్ల్యూవో నుషిత, ఏవో భాను ప్రకాష్, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, జిల్లా అధికారులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బిజెపి ధర్నా



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (నినాదం న్యూస్)** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఆదేశం మేరకు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సూచనతో వనపర్తి బిజెపి జిల్లా కలెక్టరేట్ ముందు రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వనపర్తి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుమద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ రామ్ రెడ్డి రాజశేఖర్ విష్ణువర్ధన్ రెడ్డి వెంకటరామిరెడ్డి బీచుపల్లి నాయుడు జ్ఞానేశ్వర్ సుమిత్రమ్మ రాధమ్మ వివిధ మోర్చాల నాయకులు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొని రైతులకు తక్షణమే రూపాయలు200000/ రైతు రుణమాఫీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా రూపాయలు 500/ ఇవ్వాలని రైతు భరోసాతో ప్రతి రైతుకు రూపాయలు 15000 / ఇవ్వాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్కు వినతి పత్రాన్ని అందించారు .

# చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించే సత్తా బీజేపీకే ఉంది

## రైతు ధర్నాలో ఎంపీ అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** నిజాంషుగర్ ఫ్యాక్టరి, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించే సత్తా కాంగ్రెస్‌కు లేదని, బీజేపీ యే చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు ధర్నాను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా జిల్లాకు సంబంధించిన నిజాం షుగర్ ఫ్యాక్టరి, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించే సత్తా వారికి లేదని, తామే ఆ ఫ్యాక్టరీలను తెరిపిస్తామన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోను విడుదల చేసిందని, ఈ మేనిఫెస్టోలో స్వామినాథం కమిటీ సిఫార్సుల మేరకు పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని పొందుపరిచారని, దేశంలో 60 ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేసిందని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకాన్ని ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాకే రైతులకు మేలు జరిగింది అని అన్నారు. ఇక రెండవది రెండు లక్షల రుణమాఫీ కై కమిషన్ వేస్తుందట అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారని ఆయన గుర్తు చేశారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నెలలోపు పంటల బీమా పథకం ద్వారా పదివేల రూపాయలు అందిస్తామని నమ్మబాలికారని అన్నారు. అంతేకాకుండా ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఎగుమతి దిగుమతులను ప్రోత్సహిస్తామని మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, కానీ దేశంలో ఏళ్ల తరబడి ఈ విధానం కొనసాగుతుందని, ఇది కాంగ్రెస్ నాయకులకు తెలియనిది కాదన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తే ప్రధాని మోడీ ఎందుకు గెలుస్తారని ఆయన ప్రశ్నించారు. దేశంలో రైతులను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద 15 వేల రైతు భరోసా కింద ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇంతవరకు అందించలేదని అన్నారు. రైతులకు రైతు భరోసా కింద నిధులు ఇవ్వరు, కాని కాంగ్రెస్ మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు బిల్లులు చెల్లిస్తారని ఆయన దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, బోనస్ 500 రూపాయలు ఇస్తామని అన్నారని, అది ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేయదు, ఎందుకంటే ప్రభుత్వం వద్ద పైసలు లేవన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్కు, ఇచ్చిన హామీలకు పొంతన లేదన్నారు. రైతులకు పంట నష్టం కింద 10వేలు ఇస్తామని హామీ ఇచ్చరని, అది ఇవ్వనందున ఎకరానికి 25వేలు పంట నష్టం అందించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎన్ఎస్ఎఫ్ ను కాంగ్రెస్ తెరవదాని, ఫ్యాక్టరీలను బిజెపియే తెరుస్తుందన్నారు. పసుపు బోర్డును తీసుకువచ్చిన ఘనత తనదే నన్నారు. మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కవిత అహంకారానికి వెళ్లి జైలు పాలైందని, సోనియా గాంధీ సైతం అవినీతి పరురాలని, అందుకే దేశంలో ఓటమిని చవిచూస్తుందని అన్నారు. అంతేకాకుండా అవినీతిని, టెర్రరిస్టులను, పెంచి పోషిస్తుందని అన్నారు. ఎంపీగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి, తాను లోకల్ ప్రాంతానికి చెందిన వారమేనని అన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిజాంబాద్ జిల్లాకు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి హిందూ సమాజం అంటే గిట్టదన్నారు. వారు రోహింగ్యాలకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, న్యాలం రాజు, మోహన్ రెడ్డి, ఎర్రం సుధీర్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రావ్ ఆలోచన విధానాలను

# యువకులు ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) : బాబు జగ్జీవన్ రావు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వారి పక్షాన ఎల్లప్పుడూ పోరాటం చేసిన వ్యక్తి అని, తన జీవితకాలం మొత్తం అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి సఫలీకృతం చేసిన మహోన్నత వ్యక్తి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు , రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు ఉన్నత పదవులు రావడానికి వారు ఉన్నత పదవులు చేసే విధంగా కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావు అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అలాంటి మహానుభావుడు ఆశయాలను ఆలోచనలను దేశ ప్రజలందరూ ఆచరించి ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కులాల వారీగా ప్రజల్ని విభజిస్తూ మతాలవారీగా విభజిస్తూ పరిపాలన చేస్తుందని, గతంలో బాబు జగ్జీవన్ రామ్ లాంటివారు దేశంలో కుల నిర్మూలన కోసం పోరాడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో సమాన హక్కులతో జీవించాలని పోరాటం చేస్తే ప్రస్తుతం ఉన్న పాలకులు కులాల మధ్య చిచ్చు పెడుతూ పరిపాలన చేస్తున్నారని మానాల మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. మరణం అనంతరం కూడా ప్రజల గుండెల్లో జీవించి ఉన్న బాబు జగ్జీవన్ రావు యొక్క జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. తుక్కుగుడలో పిసిసి ఆధ్వర్యంలో నిర్వహించే సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ తమ బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తుక్కుగుడ సభ విజయవంతం అయ్యే విధంగా చేసిన కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామని కావున శనివారం జరిగే సభను కూడా విజయవంతం చేసి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా అందరూ కష్టపడాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశవేణు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణు రాజ్ ,జిల్లా సేవదల్ అధ్యక్షులు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్ ,విజయ్ పల్ రెడ్డి,మాజీ మేయర్ సుజాత ,మహిళా కాంగ్రెస్ నాయకులు గాజుల సుజాత, మలైకా బేగం, మాజీ కార్పొరేటర్ నరేందర్ గౌడ్, ప్రమోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రాంకు కలెక్టర్ నివాళులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ జయంతి వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ కమాన్ వద్ద గల జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేద్కర్ భవన్ లో జరిగిన కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి శశికళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై డాక్టర్ బాబూ జగ్జీవన్ రాంకు శ్రద్ధాంజలి ఘటించారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీలను ప్రజలు నమ్మడం లేదు

### బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ బిజెపి పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేవని బిఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వాకర్స్ తో బాజిరెడ్డి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని షుగర్ ఫ్యాక్టరీలను తమ అధికారంలోకి వస్తే తెరిపిస్తామని బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చెప్పడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలు ముందుకు రాగానే, బిజెపి ఎంపీ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రకటించడం పరిపాటిగా మారింది అన్నారు. మారో వైపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తామే ఫ్యాక్టరీలను తెరిపిస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.పసుపుబోర్డు విషయంలో బిజెపి రైతులను నిండా మోసం చేసిందని,మరోమారు బిజెపి,కాంగ్రెస్‌లను నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు.

## జగ్జీవన్ రామ్ 117వ జయంతి



**సిర్పూర్, ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల నేత డా. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం లోని కౌటాల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ పూలమాల లు వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, సిడం గణపతి, కౌటాల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# నవ్ జవాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### పాల్గొన్న మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్

**కేసముద్రం, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** నవ్జవాన్ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, మాజీ ముల్కీ పాల్ చైర్మన్ ఉమా దంపతులు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఈసందర్భంగా ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు, టీపీసీసీ సభ్యులు దాస్రు నాయక్, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, కాంగ్రెస్ నాయకులు బండారు వెంకన్న, వేముల శ్రీనివాస్ రెడ్డి, బండారు దయాకర్ , తెరల భద్రం, బానిషెట్టి వెంకటేష్ , ఏడునుతుల విజేందర్ రెడ్డి, ముదిగిరి సాంబయ్య, చిన్న వెంకన్న, వేలిషల కమల్, పరం కుషం శ్రీహరి, ముస్లిం సోదరులు మహ్మదలి, జాని, రజాక్, అయ్యూబ్ ఖాన్, తాజుద్దీన్, నవాజ్, పాష, రఫిఖన్, రషీద్ ఖాన్, మున్వర్, షభీర్, నయీం, ఫరీద్, ఖలీల్, రియాజ్, సల్మాన్, ముజ్జు, ఫాయాజ్, నురొద్దిన్ తది తరులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**కోదాడ,ఏప్రిల్ 5(నినాదం న్యూస్):.** కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని శుక్రవారం స్థానిక వాసవిభవన్లో ప్రారంభించబడింది ఈ శిక్షణ కేంద్రాన్ని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ జగిని ప్రసాద్ పెట్రో డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్‌లు ప్రారంభించారు. వారు మాట్లా డుతూ జీవనోపాధిగా కుట్టు మిషన్ ను ఎంపిక చేసుకునే మహిళలు ఈ ఉచిత శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్‌చంద్ర లు మాట్లా డుతూ నెల రోజులపాటు 30 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్కోశాధికారి గుడి గుంట్ల అఖిల్ జోన్ చైర్మన్ బెలిదే భరత్ వాసవి క్లబ్ బాధ్యులు పైడిమర్ సతీష్ వెంబడి ప్రసాద్ శ్రీనివాసరావు ఆర్యవైశ్య నాయకులు గరిన శ్రీధర్ పందిరి రాజశేఖర్ గుడు గుంట్ల శ్రీనివాస్ బొగ్గవరపు రామ్మూర్తి రేఖా రాణి సీనియర్ జర్నలిస్ట్ బాదే రాము మహిళలు పాల్గొన్నారు .

## గణేష్ పార్థివ దేహానికి నివాళులు



**కేసముద్రం ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)** మండలంలోని ఆర్.ఎం.పి డాక్టర్ అర్వపల్లి గణేష్ అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ నజీర్ అహ్మద్, మాజీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీష్ నాయక్, మండల కాంగ్రెస్ యువ నాయకులు తరాల వీరేష్ యాదవ్, పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి అర్వపల్లి గణేష్ ఆత్మ శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించి ఘనమైన నివాళులు అర్పించినారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్



**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్ ):** మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి దీప దాస్ మున్షి కోడూరు సత్యనారాయణగౌడ్, బిఆర్ఎస్ నేత బూస అంజయ్య యాదవ్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కోడూరు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు దేశ సమైక్యత కోసం సోనియా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో అఖిల భారత కాంగ్రెస్ అనుసరిస్తున్న సిద్ధాంతాలను, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటాలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని రేపు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో పాటు ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రాష్ట్ర ఓబిసి సెల్ సమన్వయకర్త మద్దికుంట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

## కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా




**జగిత్యాల, ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జన్మదిన వేడుకలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చేసిన సేవలు భావి తరాల వారికి ఉపయోగపడుతు న్నాయని తెలిపారు. ఆయన సమాజం కోసం, అన్నీ వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేశారని అన్నారు. 40 సంవత్సరాలు రాజకీయ సేవ లు అందించారని,1965 లో గ్రీన్ రెవల్యూషన్ ప్రారంభించారని తెలిపారు. 1971 లో ఇం డియా పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఆయన రక్షణ మంత్రిగా పనిచేశారని తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్య పాత్రను పోషిం చారని తెలిపారు. అస్పృశ్యత నివారణకై పోరాటం చేశారని తెలిపారు.

నిజమైన అర్హత కలిగిన వారికి సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ చరిత్ర ప్రతీఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. న్యాయం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహో న్నత వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ,జగ్జీవన్ రామ్ బీహార్‌లో జన్మించారని, మూడ నమ్మ కాలను రూపుమాపాడారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. అద నపు ఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఆయ న సేవలు శ్లాఘనీయమని అన్నారు. అయన స్ఫూర్తి తోనే పోలీసు ఉద్యోగం చేస్తున్నానని తెలిపారు. జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్ వందన సమర్పణ చేశారు. అంతకు ముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (నినాదం న్యూస్)** బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతిని పురస్కరించు కొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలసి కలెక్టర్ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి జగ్జివన్ రాం నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా,సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలియని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప దార్శనికుడు బాబూజి అన్నారు. ఆయన దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి అని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో అంటరానివారికి సమానత్వం సాధించడానికి జీవితాన్నే అంకితం చేశారు.నవభారతనిర్మాణానికి ఆయన అలు పెరుగని కృషి చేశారు. సమాజ అభివృద్ధి కోసం ఎన్నో కొత్త చట్టాలు, సంస్కరణలు తీసుకురావడంలో ఆయన పాత్ర మరువ లేనిదన్నారు. ప్రజలంతా సమానత్వంతో జీవించేందుకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న పథకాల ఫలాలు వారికి అందినప్పుడే ఆయన కల సాకారం అవుతుందని తెలిపారు. మహనీయులు లక్ష్యాల సాధన కోసం మనమంతా పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ సిఇఒ రాంరెడ్డి,డిసివో సంజీవ రావు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్యవాణి, సీనియర్ సిటిజన్, ఉద్యోగులు ప్రజలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో తుక్కుగూడ జన జాతర సభను విజయవంతం చేయండి

## హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్.



**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్)** నేడు తుక్కుగూడ లో జరిగే జన జాతర సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జన జాతర సభకు హుజరాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జమ్మి కుంట వీణవంక ఇల్లందకుంట హుజరాబాద్ కమలాపూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తుక్కుగూడ లో జరగ నున్న జన జాతర సభకు తమ నియోజకవర్గము నుండి బయలుదేరుతున్న బస్సులలో రావాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ప్రతి మండలం నుండి రెండు బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని కార్యకర్తలు అందరూ సమన్వయంతో రేపు ఉదయం 10 గంటలకు ఆ బస్సులలో బయలుదేరి రావాలని ఆయన తెలిపారు. కార్యకర్తలు అందరికీ కూడా జనగామ జిల్లా కేంద్రంలోని బి ఎం ఆర్ గార్డెన్ లో భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జమ్మికుంట ఏప్రిల్ 5:(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం జగ్ జీవన్ రాం 117వ జయంతి వేడుకలను మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్ జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ 40 ఏళ్ల కాలంలో వివిధ మంత్రి పదువులు, అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారని అన్నారు. అయన చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అంతడుపుల భాస్కర్ , సీనియర్ అసిస్టెంట్ వాణి ,జూనియర్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్ మహేష్, బిల్ కలెక్టర్లు, పలువురు వార్డు ఆఫీసుర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన పాలన విధానంలో మార్పు లేదు?

### -వరుస ఎన్నికల కోడ్ తో స్తంభించిన అభివృద్ధి ప్రజాజీవనం అస్తవ్యస్తం



**మణుగూరు ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్) :** ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి అంతంత మాత్రమే దానికి తోడు ఎన్నికల కోడ్ దీనితో అభివృద్ధి అంతా కుంటుపడిపోయింది. ప్రభుత్వాలు మారిన ప్రజల జీవన విధానంలో మార్పు కనిపించడం లేదు. ఎక్కడ చూసినా ఎన్నికల ఆంక్షలు దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలు అభివృద్ధి ప్రజాజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. దీంతో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవన విధానం అస్తవ్యస్తంగా మారిపోయింది. ప్రజల అవసరాలు వాళ్ల సౌకర్యాలు పట్టించుకునే నాధుడే లేడు. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జూన్ 6 వరకు వరుస ఎన్నికల కోడ్ రావడం ప్రజా పాలన కుంటుపడిందకుంటు పడింది. గత ఏడాది అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఎన్నికల కోడ్ ఉండటం మరలా మూడు నెలలు సదా శ్రీధర్ సాగిన ప్రజా పాలన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్య శ్రీ పథకం ఉచిత విద్యుత్ పథకాలు ఇందిరమ్మ ఇల్లు ఆరంభంలోనే మరల పార్లమెంటు ఎన్నికలు కోడ్ రావటం ప్రజా పాలన మొత్తం స్తంభించిపోయింది. మరో మూడు నెలలు ఎన్నికల కోడ్ అంటే జూన్ 6 వరకు ఉంటుంది దీంతో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదు. ముఖ్యంగా వేసవి సీజన్ కావడంతో త్రాగునీరు సాగునీరుకి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఏడాది వేసవి ఆరంభం నుంచి భానుడు భగభగలాడటంతో వడగాల్పులు వీచడం 43 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కావడం ప్రజలు ఇబ్బందులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రభుత్వ పాలన వ్యవస్థలన్నీ ఎన్నికల నిర్వహణలో బిజీబిజీగా గడుపుతున్నారు, ప్రజల అవసరాలను పట్టించుకునే వారే లేరు. ప్రజా ప్రతినిధులు సైతం పరిపాలన వదిలి వివాహ శుభ కార్యాల్లో నిమగ్నమై తిరుగుతున్నారు. దీనికంతటికి కారణం ఎన్నికల కోడ్ అడ్డురావడమేనని తెలుస్తుంది. ప్రజల అవసరాల దృష్ట్యా అత్యవసర పరిస్థితులు సర్వీసులే తప్ప సాదాసీదా జీవన విధానం కనిపించడం లేదు. అసలే పెళ్లిళ్ల సీజన్ దానికి తోడు ఎన్నికల కోడ్ ఇక వివాహాలు నిర్వహించుకునే వాళ్ళ అవస్థలు అంతా ఇంతా కాకుండా ఉన్నాయి. పొరపాటున డబ్బు నగదు కనపడితే ఎన్నికల కోడ్ చెక్పోస్టుల వద్ద పోలీసులు పట్టుకుంటున్నారు. దీంతో వివాహాలు చేసుకునేవారు కట్న కానుకలు వాయిదా పద్ధతులపై వివాహాలు నిర్వహించుకుంటున్నారు. కోడు అమలుతో ఎక్కడ చూసినా ఆంక్షలు ప్రజల జీవన విధానం పై తీవ్ర ప్రభావం చూపుతుంది దీంతో ప్రజల్లో నైరస్యం పెరిగిపోతుంది. బంగారు ఆభరణాలు నగదు బదిలీలపై కూడా బ్యాంకుల్లో కోడ్ ఆంక్షలుండడంతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారిపోతుంది. దీనికి తోడు ముస్లిము పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పండగపై కూడా ఎన్నికల అంశాలు కొనసాగడంతో ముస్లింలు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇఫ్తార్ విందులు బహిరంగ సభలు బహిరంగ విందులు మీద కూడా కోడు ఆంక్షలుండడంతో గుట్టుచప్పుడు కాకుండా రంజాన్ ఉత్సవాలు ముగుస్తున్నాయి. రాజ్యాంగ విధుల్లో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల అవసరాలు తీర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. దీంతో సామాన్యులు పేదలు మరింత పేదరికంలో వెళుతున్నారు. కాగా నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోవడంతో, రైతులు కొనాలన్న అమ్మాలన్న సన్నా చిన్నకారు రైతుల పరిస్థితి ధమనీయంగా మారింది.రైతుల పరిస్థితి ధమనీయం : వేసంగి పంటలు చేతికందే సమయం ఎన్నికల కూడా అడ్డు రావడంతో రైతుల ద్వారా దళారుల బారిన పడాల్సి వస్తుంది. పండించిన పంటలు అమ్మ బోతే అడవి కొనబోతే కొరివి లాగా మారాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు నామమాత్రం ఉన్న నగదు సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెట్టపైర్లు అపరాలు సిద్ధం చేసుకున్న సరైన మార్కెట్ సౌకర్యం లేక తక్కువ ధరలకే దళారులకు అమ్మ చూపుతున్నారు. దీంతో రైతుకు భారీ నష్టం జరుగుతుంది. పండించిన పంటలు నిలువ చేసేందుకు గిడ్డంగులు లేక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణాల్లో పల్లెల్లో ఎక్కడ చూసినా కోడ్ ఆంక్షలు ఉండటం ప్రజలు నిర్బంధ జీవితం గడపాల్సి వస్తుంది.

## జగ్జీవన్ రామ్ జయంతి



**వికారాబాద్ జిల్లా కదినిది ఏప్రిల్ 5 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి నివాళులర్పించారు. సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు, దళితుల అభ్యున్నతికై కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ గారి ఆశయాలకై పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉద్యమ నాయకులు మంచన్పల్లి సురేష్, పెద్ది అంజి, నర్సింలు, కౌన్సిలర్లు రామస్వామి, రాములు, రమణ నాయకులు పడిగళ్ల అశోక్, రామచందర్, విజయ్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, వేణు, ఇస్మాయిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని ఇందూరు మాధవ స్మారక సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్ లో ఉచిత శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మాధవ స్మారక సేవ సమితి ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

# రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది




**ఖమ్మం ఏప్రిల్05,( నినాదం న్యూస్ ):** పంట సాగు చేస్తున్న రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ కుమార్ విమర్శించారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సత్యాగ్రహ దీక్ష ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ– కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు రైతుల సమస్యలు తీరుస్తామని తెలిపి రైతులను అరిగోస పెడుతున్నదని మండిపడ్డారు. వ్యవసాయాన్ని అప్పట్లో బీ అర్ ఎస్ ప్రభుత్వం దెబ్బతీస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందన్నారు . పంటలు ఎండి రైతులు అవస్థలు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్ ఇవ్వకుండా రాజకీయం చేయడం అన్యాయమన్నారు. రైతుల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. దేశానికి వెన్నెముక అయిన రైతుల ఆత్మ గౌరవం కోసమని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న వ్యవసాయానికి పెట్టుబడి, ఫసల్ యోజన వంటి అనేక అద్భుత పథకాలు రైతన్నలను ఆదుకుంటున్నాయని , అండ దండగా ఉంటున్నాయని ఆన్నారు. రైతు బిడ్డగా తనకు ఇక్కడి రైతుల కోసం ఒక విజన్ ఉందని, గిట్టుబాటు ధర రావడానికి, వ్యవసాయానికి డిమాండ్ పెరగడానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయానికి డిమాండ్ పెరిగిందని కాబట్టి ఇక్కడ పామాయిల్ అభివృద్ధికి, హార్టికల్చర్ అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కిసాన్ మొర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. వరి ధాన్యం క్వింటాల్ కు రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలని అన్నారు. రెండు లక్షలలోపు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని, కరవుతో నష్టపోయిన రైతులకు రూ.25 వేల నష్టపరిహారాన్ని అందించాలని, అదేవిధంగా రైతు కూలీలకు రూ.12 వేలను బ్యాంకు అకౌంట్లలో జమ చేయాలని, రైతు భరోసా ద్వారా రూ.15 వేలను రైతులకు అందించాలని శ్రీధర్ రెడ్డి, వినోద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారు, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు గారు, అసెంబ్లీ ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావ కిరణ్ గారు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లా రావు గౌడ్ , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కాసాని సీతారామయ్య , జిల్లా కార్యదర్శి నరికుల వెంకటేశ్వర్లు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సత్యాగ్రహ దీక్ష ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ– కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు రైతుల సమస్యలు తీరుస్తామని తెలిపి రైతులను అరిగోస పెడుతున్నదని మండిపడ్డారు. వ్యవసాయాన్ని అప్పట్లో బీ అర్ ఎస్ ప్రభుత్వం దెబ్బతీస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందన్నారు . పంటలు ఎండి రైతులు అవస్థలు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక యాక్షన్ ప్లాన్ ఇవ్వకుండా రాజకీయం చేయడం అన్యాయమన్నారు. రైతుల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. దేశానికి వెన్నెముక అయిన రైతుల ఆత్మ గౌరవం కోసమని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోన్న వ్యవసాయానికి పెట్టుబడి, ఫసల్ యోజన వంటి అనేక అద్భుత పథకాలు రైతన్నలను ఆదుకుంటున్నాయని , అండ దండగా ఉంటున్నాయని ఆన్నారు. రైతు బిడ్డగా తనకు ఇక్కడి రైతుల కోసం ఒక విజన్ ఉందని, గిట్టుబాటు ధర రావడానికి, వ్యవసాయానికి డిమాండ్ పెరగడానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సేంద్రీయ వ్యవసాయానికి డిమాండ్ పెరిగిందని కాబట్టి ఇక్కడ పామాయిల్ అభివృద్ధికి, హార్టికల్చర్ అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కిసాన్ మొర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. వరి ధాన్యం క్వింటాల్ కు రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలని అన్నారు. రెండు లక్షలలోపు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని, కరవుతో నష్టపోయిన రైతులకు రూ.25 వేల నష్టపరిహారాన్ని అందించాలని, అదేవిధంగా రైతు కూలీలకు రూ.12 వేలను బ్యాంకు అకౌంట్లలో జమ చేయాలని, రైతు భరోసా ద్వారా రూ.15 వేలను రైతులకు అందించాలని శ్రీధర్ రెడ్డి, వినోద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ గారు, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు గారు, అసెంబ్లీ ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావ కిరణ్ గారు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లా రావు గౌడ్ , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కాసాని సీతారామయ్య , జిల్లా కార్యదర్శి నరికుల వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ గారు, నున్న రవి గారు , మంద సరస్వతి గారు, గుగులోత్ నాగేశ్వర్ రావు ,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు మరియు జిల్లా పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 నినాదం న్యూస్:**
తాండూర్ పట్టణం లో బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి సందర్భంగా నేడు రైల్వే స్టేషన్ దగ్గర మున్సిపల్ కాంప్లెక్స్ పైన బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి దళిత ప్రజాసంఘాలు సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం పూర్వం ఉన్న కుల అణిచివేత కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ సంస్థను స్థాపించి అంటరానితనాని రూపుమపాలని,అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించాలని కోరుతూ ఉద్యమాన్ని బాబు జగ్జీవన్ రామ్ గారు పోరాడరని, అనంతరం ఉద్యమంలో పాల్గొనందుకు బ్రిటిష్ ప్రభుత్వం జైలుకు కూడా పంపిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం అనేక సందర్భాల్లో రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేను మంత్రిగా కొనసాగుతున్నానని అది అంబెద్కర్ గారి వల్లే సాధ్యం అయిందని చెప్పారని కానీ నేడు బ్రాహ్మణ అధిపత్యంలో ఉన్న బీజేపీ దళితులు,బీసీ లు ఎదిగి రాజ్యాంగ పదవులు అనుభవిస్తుంటే భవిష్యతులో ఈ దేశాన్ని బీసీ,ఎస్సీ,ఎస్టీలు స్వంతంగా పరిపాలించే స్థాయికి వస్తే వారి భవిష్యత్తు అంధకారం అవుతుందనే కుట్రతో నేడు తెలివిగా రాజ్యాంగాన్ని మారుస్తాం అంటూ కొంతమంది తో ప్రచారం చెలిస్తుందని కావున ఇప్పుడు బీసీ,ఎస్సీ,ఎస్టీ లు అనుభవిస్తున్న గౌరవం,మర్యాద అలాగే ఉండాలంటే కచ్చితంగా రానున్న ఎన్నికల్లో బీజేపీ ని ఓడగొట్టాల్సిందేనని అన్నారు. 80 శాతంగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ లకేమో 50 శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తామని చెపుతూ 5 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వెనుకాల బీజేపీ నాయకుల దుర్బుది తెలుస్తుందన్నారు.ధర్మం పేరుతో రాజకీయం చేస్తూ,అవినీతి పరుల వదిలేది అనుకుంటూ ప్రచారం చేస్తూ అదే అవినీతి పరులను చేర్చుకుంటు గురివింద గింజ సమేత చెపుతున్నారని కావున అబద్దాల, కార్పొరేట్ వ్యాపారస్తుల బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడగొట్టడానికి వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం కే చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప కే ఎన్ పి ఎస్ గుమ్మడి రత్నం, కౌన్సిలర్ శోభరాణి, దళిత సంఘం సీనియర్ నాయకులు డప్పు అంజిలప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆశన్న, కోస్గి విజయ్, వై రాములన్న, వెంకటేష్,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బాలరాం, రఘుపతి, నర్సింలు, నరేష్, రవికుమార్, రాజుకుమార్, ఉదయ్, భాస్కర్, బాల్ భువనేశ్వర్, బాలరాజ్, ప్రవీణ్, నరేష్, సతీష్, అనంతప్ప తదితరులు పాల్గన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శవంతం...!



**మెదక్ ప్రతినిధి ,ఏప్రిల్, 05. ( నినాదం న్యూస్):**
శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా స్థానిక ఐడిఓసి కార్యాలయం సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వాలన చేసి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం మన అందరికి ఆదర్శప్రాయమన్నారు.ఉన్నతమైన చదువు, ఆశయాల తోనే ప్రతి ఒక్కరి జీవితం బాగుపడుతుందన్నారు .బాబు జగ్జీవన్ రామ్ జయంతి పెద్ద ఎత్తున జరుపుకోవడం మహనీయుల జీవిత చరిత్ర నేటి యువత తెలుసుకోవాలని మారుమూల కుటుంబంలో పుట్టి అత్యుత్తమ ఉప ప్రధాని స్థాయికి ఎదగడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని మహనీయుల ఆశయ సాధనకు మనందరం పాటుపడాలని, బాబు బాబు జగ్జీవన్ రామ్ అనేక మంత్రి పదవులు ఇచ్చినా కూడా ఆ పదవులకు వన్నెతెచ్చిన మహనీయుడని కొనియాడారు నేటి యువత మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుని గుణాత్మకమైన విద్యా విధానాలు నేర్చుకుని ఉన్నత పదవులు చేపట్టి నేటి సమాజం గుర్తుండిపోయేలా సేవా ఫలాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో డిఆర్ఓ పద్మశ్రీ, డి ఎస్ సి డి ఓ విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి నరసింహారావు ,తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ సంబంధిత ఎస్సీ సంక్షేమ శాఖ పాఠశాలల సంక్షేమ అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**అల్వాల్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పలువురు కొనియాడారు. శుక్రవారం అల్వాల్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దేశానికి సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటాపురం 135 డివిజన్ పరిధి భూదేవి నగర్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతోపాటు స్థానిక కార్పొరేటర్ లు సబితా కిషోర్ అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సంపత్, రాజు, లోకేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అల్వాల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియాలో సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, పల్లె మల్లేష్, చంద్రశేఖర్, శివకుమార్, ఉపేందర్, జేఏసీ నాయకులు సురేం దర్ రెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొ న్నారు. అదేవిధంగా అల్వాల్ సర్కిల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి ఎరుపుల దయాకర్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా జగ్జీవన్ రావు ఫోటోకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెడ్డిపల్లి శ్రీనివాస్, సురేష్ కుమార్, అఫ్జల్, రాయుడు, సుధాకర్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు.

## తండ్రిని హతమార్చిన తనయుడు



**మల్లాపూర్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):**
తండ్రిని హతమార్చిన ఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కండెల అంబదాస్ గత 15 సం నుండి మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో నివాసం ఉంటున్నాడు. మృతుడి భార్యకు మొదటి భర్త ద్వారా ఒక కుమారుడు కండెల రవితేజ జల్సాల గా తిరగడం తో గత కొద్ది రోజుల క్రితం మందలించడంతో తండ్రి పై ఆగ్రహం పెంచుకొని శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పదునైన ఆయుధం తో మెడ పై భాగంలో నరికి హతమార్చినట్లు తెలిపారు. ఘటన స్థలానికి డీఎస్పీ ఉమామహేశ్వర రావు, సీఐ సనీవ్ చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అర్నకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చొప్పదండి ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆర్నకొండ సహకార సంఘం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజున ప్రారంభించడం జరిగింది. పిఎస్ఎస్ ఆర్నకొండ సెంటర్ , పిఎసిఎస్ రాగంపేట సెంటర్ , పెద్ద కురుమపల్లె , దేశాయిపేట వీటన్నింటినీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనుగోలు కేంద్రాలు సంఘం పరిధిలో అన్నింటిని రైతుల సమక్షంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చీకట్ల కుమారస్వామి , హమాలి సంఘం నాయకులు , రైతులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం జరిగింది.

## అక్రమ కలప పట్టివేత

### -అక్రమ కలప నిల్వ ఉంచితే కఠిన చర్యలు తప్పవు

**మల్లాపూర్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):**
అక్రమంగా నిల్వ ఉంచిన కలపని పట్టుకున్న ఘటన మల్లాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. అటవీ శాఖ డివైఆర్ఓ చంద్రమౌళి ఇచ్చిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో కొట్టం లో అక్రమంగా కలపను నిలువ ఉంచారని సమాచారం మేరకు దాడులు జరిపి స్వాధీనపరచు కున్నట్లు తెలిపారు. మరో కొట్టంలో అక్రమ కలపతో కలప సామాగ్రి తయారు చేస్తున్న అక్రమ కలపని పట్టుకున్నట్లు వివరించారు. ఈమేరకు డివైఆర్ఓ చంద్రమౌళి మాట్లాడుతూ అక్రమ కలపను నిల్వ ఉంచిన, రవాణా చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టుకున్న కలప సుమారు రూ.20 వేల వరకు విలువ ఉంటుందని వివరించారు. స్వాధీనపరచుకున్న అక్రమ కలపని రాయికల్ రేంజ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఇంచార్జ్ బీట్ ఆఫీసర్ అగల్ల విజయ,బిట్ ఆఫీసర్ వసీం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ రెడ్డి**



ఆర్మూర్, రాష్ట్రంలో అమలు అవుతున్న 6 గ్యారెంటీ పథకాలపై ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గెలుపు కోసం కష్టపడాలని కోరారు. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలన్నారు. అలాగే బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి పశువు బోర్డు ఏర్పాటు చేస్తానని రైతులను మోసం చేసిన తీరును కూడా ప్రజలకు తెలిసేలా చెప్పాలన్నారు. నిజామాబాద్ ఎంపీగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కొట్లాడి నిధులు తీసుకువస్తానని, అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడితే బూత్ స్థాయిలో ఉన్న కార్యకర్త దగ్గరికి తానే స్వయంగా వచ్చి ప్రతి సమస్య పరిష్కారానికి ముందుంటానని వారికి భరోసా కల్పించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీమంత్రి మాండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత, నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆకుల రాము, ఎస్సార్ రమేష్, ప్రసాద్, లిక్కి శంకర్, రింగుల భూషణ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాస్టర్లు



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్ ను మంచిర్యాల జిల్లా ఐపిఎంఆర్ జిల్లా పాస్టర్ ల అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ సామ్యేల్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు క్రిస్టియన్ కమ్యూనిటీకి సంబంధించి అనేక విషయాలు ఆయనతో చర్చించామని, అంతేకాకుండా ఆయనను మంచిర్యాల జిల్లాకు ఆహ్వానించామని తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే జిల్లాకు వస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. క్రిస్టియన్ కమ్యూనిటీకి, పాస్ట ర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన పథ కాలను, పాస్టర్లకు నెలవారి ఆదాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారని, అదేవిధంగా క్రిస్టియన్ కమ్యూనిటీలో ఉన్న స్త్రీలకు కుట్టు మిషన్, చిన్న చిన్న ఉపాధి పనులు చేసుకునే వారికి ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ కొండ్ర ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ సుధాకర్, ట్రెజరర్ పాస్టర్ జానియా కన్నూరి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రాం117వ జయంతి వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన భారత అమూల్యరత్న భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించి, ఆయన117వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి భారతదేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకున్ననాడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని నిరూపించిన మహనీయుడు అని అన్నారు. ఆ మహనీయుడి వేడుకల సందర్భంగా తాజా, మాజి ఎమ్మెల్యే లు హాజరు కాకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాంపల్లి రాజం, దాసరి బానయ్య, అడ్వైజర్ ఆరెపల్లి రమేష్, పట్టణ అధ్యక్షులు ఎన గందుల శివాజి, ప్రధాన కార్యదర్శి కల్లపల్లి నవీన్, కోశాధికారి అంబాల రాజారాం, కార్యదర్శి సంగె సారయ్య, సుంకే అయిలయ్య పట్టణ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**సిర్పూర్, ఏప్రిల్ 05(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో శు క్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కాగజ్నగర్ పట్టణం లోని చింతగూడ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయా మండల కేంద్రాల్లోని బాబు జగ్జీవన్ విగ్రహాలకు ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి క్యాబినెట్లో మంత్రిగా పనిచేసి, 30సం.ల పాటు కేంద్ర రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రాం ఎన్నో ఉన్నత పదవులలో కొనసాగడం గర్వకారణం అన్నారు. అలాగే భారత ఉప ప్రధానిగా వారు పనిచేశారని, వారి అడుగుజాడల్లో పనిచేస్తూ దళిత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని దళిత సమాజ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, వారికి అందాల్సిన అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలను అందే విధంగా చూస్తామని డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పలువురికి గాయాలు

**-డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమా**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామ శివా రులో శుక్రవారం ఆర్టీసీ బస్సు అదుపుతప్పి చెట్ల పొదల్లోకి వెళ్లిన ఘటనలో ఐదుగురు ప్రయాణి కులకు తలపై బలమైన గాయాలు, కాగా మిగతా ప్రయాణికులకు సల్ప గాయాలు అయ్యాయి. ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంథని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుండి మంథని కి వెళ్తున్న క్రమంలో దుబ్బపల్లి వద్ద అద్భుతప్పి రోడ్డు పక్కకు చెట్ల పొదలోకి వె ళ్ళింది. ఇందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఐదుగురికి తలపై బలమైన గాయాలు, మిగతా ప్రయాణికులకు సల్ప గాయాలు అయ్యాయని, డ్రైవర్ నిర్లక్ష్యంతోనే సంఘటన జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## మహనీయుల ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



**మంథని ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** మహనీయుల ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి దేశాన్ని ముందుకు తీసుకపోవాలని బిజెపి నాయకులు ఆకాంక్షించారు. మంథని పట్టణంలో లో శుక్రవారం జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆయన కీర్తిని స్మరించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్య ప్రకాష్ మంథని టౌన్ ప్రెసిడెంట్ సబ్బని సంతోష్ మాట్లాడుతూ1908ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ సామాజిక వర్గంలో జన్మించినటువంటి బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచి అనేక సామాజిక ఒడిదడుగులకు లోనై అనేక ఇబ్బందులు పడుతూ విజ్ఞాన శాస్త్రంలో పట్టా పొంది 1936లో బ్రిటిష్ పార్లమెంట్లో సభ్యుడిగా ఎన్నికై స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ క్యాబినెట్లో ఉప ప్రధాన మంత్రి పదవిని అదేవిధంగా ఇందిరాగాంధీ క్యాబినెట్లో రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి షెడ్యూల్డ్ సామాజిక వర్గానికి ఒక ఐకాన్ గా ఉన్న గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్ చిలువేరు సతీష్, లక్ష్మణ్ , గురువేష్ రాజు అశోక్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం న్యూస్):**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దళిత రత్న అయిన బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కార్యలయంలో చైర్ పర్సన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతు అనగారిన కులాల కోసం ఆయన చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేమని అన్నారు. అత్యున్నత పదవుల్లో ఉండి కూడా ఆయన దళితుల కోసం, అదేవిధంగా ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించినప్పుడే దేశం ముందుకెళు తుందని చేసిన సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కౌన్సిలర్ లు బొడ్డు విజయ తిరుమల, నీలి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి, ఎఈ సందీప్, టిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రకృతి వలన వచ్చిన కరువు కాదు

**-కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు ఇది...**
**-దద్దమ్మల ప్రభుత్వంతో తీవ్రంగా నష్టపోయిన రైతన్నలు..**
**-ప్రాజెక్టులలో నీరునప్పటికీ పొలాలను ఎండబెట్టిన ఘనత రేవంత్ సర్కార్ ది**
**-అవగాహన లేని పాలనలో ప్రజల ఇక్కట్లు**
**మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** రాష్ట్రంలో వచ్చిన కరువు ప్రకృతి వల్ల వచ్చింది కాదని ఇది కాంగ్రెస్ కరువుగా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి అభివర్ణించారు. శుక్రవారం సాయంత్రం పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన దద్దమ్మల ప్రభుత్వము వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని జలాశయాలలో తగినంత నీరునప్పటికీ నీటి విడుదలలో తాత్సారం చేసి రైతును నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ హయాంలో తమ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 9 సంవత్సరాల పాటు పూర్తిస్థాయిలో పంటలకు సరిపడ నీరు ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును కూడా సరఫరా చేశామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిపాలన దక్షితలేని వారందరూ మంత్రులు గా చెలామణి కావడం తెలంగాణ ప్రాంత ప్రజల దురదృష్టమని అన్నారు. రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనిపించాల్సిన జిల్లా మంత్రులు రైస్ మిల్లర్లకు అమ్ముడుపోయి రైతులను ముంచుతున్నారని విమర్శించారు. జిల్లాలోని ఇద్దరు మంత్రులు తమ పదవులను కాపాడుకోవడం కోసమే ప్రాకులాడుతున్నారని వారు గెలిచేందుకు దోహదపడ్డ రైతులను పట్టించుకోవడం లేదన్నారు. గత పది రోజులుగా నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి ఖమ్మం జిల్లాకు నిరంతరాయం నీరు తరలిస్తున్నప్పటికీ జిల్లా మంత్రులు స్పందించడం లేదని విమర్శించారు. ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో గల 42 ఎత్తిపోతల పథకాలకు తమ ప్రభుత్వ హాయంలో ఏనాడూ కూడా నీరు లేకుండా లేదని, ప్రస్తుతం ఎడారిని తలపించే విధంగా ఆయకట్టు భూములు ఉన్నాయని ఆవేదన చేశారు. ఇప్పటికైనా ఎత్తిపోతల పథకాల కింద గల చెరువులను తో పండ్ల తోటల నైన నష్టాలు బారిన పడకుండా కాపాడాలని కోరారు. రైతులు పండించిన పంటకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కోరుతూ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఈనెల ఆరవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రాలలో ఉదయం 10 గంటలనుండి 11 గంటల వరకు దీక్ష,నిరసన ప్రదర్శన చేపట్టిన్నట్లు ఈ కార్యక్రమానికి పార్టీ నాయకుల తో పాటు రైతులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని రైతుల ఆవేదనను ప్రభుత్వానికి చేరేలా నినదించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి షోయబ్, టిఆర్ఎస్ నాయకులు గడగొజు ఏడుకొండలు, చౌగాని భిక్షం గౌడ్, రవి నాయక్, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పిటిసి ఆంగోతు లలిత హతిరం, ఎంపీపీ బాలాజీ నాయక్, పాశం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**మిర్యాలగూడ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):**
పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు జుమతుల్ విధా శుక్రవారం రోజున సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం లో గల మస్జిద్ - ఎ - అరాఫత్ (చిన్న మస్జిద్)లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కుందూరు జై వీర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు సీఎల్పీ నేత జానారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనాయత్ ఖాన్, మహబూబ్ అలీ, చిరుమరి కృష్ణయ్య, పైడిమరి నరసింహారావు, రామలింగయ్య, కౌన్సిలర్లు జానీ, దేశిడి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, తో పాటు ఆరిఫ్ కాంగ్రెస్ నాయకుడు మోయిజ్, మత పెద్దలు, మస్జిద్ కమిటీ, పట్టణ చెందిన పుర ప్రముఖులు, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు హఫీజ్ యుద్దిన్ పాష, కార్యదర్శి మహబూబ్ అలీ (బాబా) హజ్ సోసైటీ మిర్యాలగూడ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఎండి ఆర్షద్ ఖాన్ మత పెద్ద మౌలానా వలీ ఉల్లా, నాజీమ్, పొదిలే శ్రీనివాస్, అర్జున్, మెరుగు శ్రీనివాస్, సజ్జల రవీందర్ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై గౌస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఇమ్రాన్, 36వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ అబ్దుల్లా, జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గౌస్, చాంద్ పాష చలపతిరావు, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించే సత్తా బీజేపీకే ఉంది

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** నిజాం షుగర్ ఫ్యాక్టరి, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించే సత్తా కాంగ్రెస్ కు లేదని, బీజేపీ యే చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా జిల్లాకు సంబంధించిన నిజాం షుగర్ ఫ్యాక్టరి, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించే సత్తా వారికి లేదని, తామే ఆ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోను విడుదల చేసిందని, ఈ మేనిఫెస్టోలో స్వామినాథం కమిటీ సిఫార్సుల మేరకు పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని పొందుపరిచారని, దేశంలో 60 ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేసిందని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకాన్ని ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాకే రైతులకు మేలు జరిగింది అని అన్నారు. ఇక రెండవది రెండు లక్షల రుణమాఫీ కై కమిషన్ వేస్తుందట అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారని ఆయన గుర్తు చేశారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నెలలోపు పంటల బీమా పథకం ద్వారా పదివేల రూపాయలు అందిస్తామని నమ్మబాలి కారని అన్నారు. అంతేకాకుండా ఇండి యా కూటమి అధికారంలోకి వస్తే ఎగుమతి దిగు దిగుమతులను ప్రోత్సహిస్తామని మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తే ప్రధాని మోడీ ఎందుకు గెలుస్తారని ఆయన ప్రశ్నించారు.

## జన జాతర సభను విజయవంతం చేయాలి

**- నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్య**



**తుంగతుర్తి,ఏప్రిల్5(నినాదం న్యూస్):** నేడు తుక్కుగూడలో జరిగే తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ ఈ జన జాతర కార్యక్రమానికి ముఖ్యదితిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు,ఎమ్మెల్యే లు హాజరవుతారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు జన జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. తుక్కుగూడలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు బహిరంగా సభ నిర్వహించి ఎన్నికల మేనిపెస్టో ను అక్కడే విడుదల చేయగా తమ ఆరు గ్యారెంటీలతోపాటు మెనిపెస్టును నమ్మి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టారన్నారు. ఈ దేశంలో యువతకు మహిళలకు రైతులకు కార్మికులకు బడుగులకు సంక్షేమం బాట చూపే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనీ పేస్టో విడుదలను తుక్కుగూడ సభ ద్వారా దేశానికి కొత్తదారి చూపే ప్రజా ఆకాంక్షలను లోక్ సభ ఎన్నికల ముందు తుక్కుగూడలో బహిరంగంగా సభ ద్వారా నిర్వహిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు నడుస్తామన్నారు. ఈ జన జాతర సభకు ప్రధాన నాయకులందరూ హాజరవుతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇఫ్తార్ విందులో పుణ్యకారాలు




**కోదాడ,ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు అని తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడే సాహెబ్ కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ లు అన్నారు. శుక్రవారం కోదాడ పెద్ద మసీదులో కోదాడ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును వారు ప్రారంభించి మాట్లాడారు. మండు వేసవిలో ముస్లిం సోదరులు చేస్తున్న ఉపవాస దీక్షలు విజయవంతం కావాలన్నారు. ఇఫ్తార్ విందులతో ఐకృత సోదర భావాలు పెంపొందుతాయన్నారు. దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం అన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ జాఫర్, కోదాడ డివిజన్ అధ్యక్షుడు జాకీర్, కోశాధికారి షేక్ సిద్దిక్, గౌరవ అధ్యక్షులు షేక్ ఖాజామీయా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు,షఫీ, మజాహర్ అల్లా బకాష్ ,పీర్ సాహెబ్, అబ్దుల్ సత్తార్,హాబీబ్,ఖాసీం, అతహార్ మౌలానా,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**కోదాడ,ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ హలీం సుతారి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉండేవారు ఇదే క్రమంలో రోజువారి పనిలో భాగంగా శుక్రవారం నల్లబండగూడెం గ్రామ శివారులోని రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద గల షేక్ రహీం కొత్త ఇంటి మీద సుతారి పనిచేస్తున్న క్రమంలో తన చేతిలో ఉన్న అల్యూమినియం ప్లాస్టిక్ బద్దె తో పనిచేసేందుకు పైకి లేపే క్రమంలో ఇంటి పై నుండి వెళ్లిన 11 కెవి విద్యుత్ తీగ తగిలి విద్యుత్ శాఖతో అక్కడికక్కడే మరణించినట్లుగా తెలిపారు .మృతుడి తండ్రి అబ్దుల్ హై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

# కేసిఆర్ రైతుల పేరిట మొసలి కన్నీరు

- అధికారంలో ఉన్న నాడే పంట నష్టపరిహారం ఇస్తానని మోసం చేశావ్
- రైతుల పేరిట కెసిఆర్ మొసలి కన్నీరు
- కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ రాజకీయాలకు కాలం చెల్లింది
- కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్ )** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గతంలో రామడుగు వచ్చిన సందర్భంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటానని, పంట నష్టపరిహారం 10,000 అందిస్తామని మాటతప్పారని, రైతులను మోసం చేశారని, ఇప్పుడు అధికారం కోల్పోయాక రైతుల పేరిట మళ్లీ మొసలి కన్నీరు కరుస్తున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, నాడు ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ ప్రకటించిన పంట నష్ట పరిహారానికి నేటికీ గతి లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులు నష్టపోతే ఆదుకోవాల్సిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చోద్యం చూసిందని, నేడు రైతుల పేరిట రాజకీయం మొదలుపెట్టిందన్నారు. కరీంనగర్ మండలం ముక్దంపూర్ పంట పొలాలను పరిశీలించడానికి వచ్చిన కెసిఆర్ కు రైతుల కష్టాలు ఇప్పుడు తెలిసాయా. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పసల్ బీమా యోజన పథకాన్ని తీసుకువచ్చిన నాడు అమలు అమలు చేయలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుబంధు ఒక్కటే సర్వరోగ నివారిణి అనే విధంగా కెసిఆర్ ప్రభుత్వం నాడు వ్యవహరించిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పంటల బీమాను అమలు చేయలేదని, పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వలేదని, సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేయలేదని, రైతులకు కలిగే అనేక ప్రయోజనాలపై కోతలు విధించిందన్నారు. రైతు ల పాలిట కెసిఆర్ ప్రభుత్వం నాడు కొనసాగించిన విధానాలు ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష నేతగా రైతుల గురించి మాట్లాడి రాజకీయాలు చేయకుండా, రైతుల సమస్య పరిష్కారం కోసం తగిన కృషి చేస్తే మంచిదన్నారు.

## వృత్తిలో నిబద్ధత పథకాలు సాధించి పెడుతుంది

**ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్‌లను సన్మానించిన సిఐ నర్సయ్య, ఏస్ ఐ వంశిదర్**



**కేసముద్రం, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్)** : తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశిష్ఠ సేవలందించినందుకు రాష్ట్రస్థాయి పోలీసు ఉత్కృష్ట పథకాలకు కేసముద్రం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ రమేష్ లు ఎంపిక కాగ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకన్ చేతుల మీదుగా పథకాల ను స్వీకరించారు. ఈనేపథ్యంలో శుక్రవారం ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ రమేష్ లను సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ లు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బందులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మున్సిపల్ వైస్ చైర్మన్.**



**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మసీదులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఆధ్వర్యంలో కొత్తపల్లి ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసి వారితో విందు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ,రంజాన్ మాసం మొత్తం ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉంటారు. ఈ ప్రాంతంలో అందరం అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి కులమతాలకు అతీతంగా ఏ పండగ వచ్చిన అందరం సంతోషంగా జరుపుకుంటాము. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ ముస్లిం పెద్దలు గౌరవ కౌన్సిలర్లు దేశిని రాధా సదానందం. ఎలగందుల సరూప శ్రీహరి. పిట్టల శ్వేత రమేష్. మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్.సతీష్ రెడ్డి. ఉడుత వెంకటేష్. రామచంద్రం. శ్రీను సంకీస సురేష్. మటెట్టి రాజకుమార్. షరీఫ్.సునీల్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని ఫోటో గ్రాఫర్ మృతి...



**కోదాడ,ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** కోదాడకు చెందిన గుండు రవి పని నిమిత్తం ఖమ్మం వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై కోదాడ వస్తుండగా వెంకటాపురం వద్ద ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. రవి కోదాడలో ఫోటో గ్రాఫర్గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్ని ఏండ్లుగా ఫోటోగ్రాఫర్ గా రవి చాలామంది నాయకులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సుపరిచితులు. రవి మృతి పట్ల ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు, మిత్రులు బంధువులు సంతాపం వ్యక్తం చేశారు.

## పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే పట్నం మురళి నాయక్



**కేసముద్రం ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కేసముద్రం పట్టణానికి చెందిన బానోత్ బాలాజి కుమారుడు కళ్యాణ్-వెన్నెల రిసెప్షన్ కు మరియు క్యాంప్ తండా గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ నాయకులు బోజ్యా కుమారుడు అనిల్-మానస రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, మహబూబాబాద్ డాక్టర్ భూక్య మురళి నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు గంట సంజీవ రెడ్డీ, పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ,ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్,చిదరాల వసంతరావు, మాజీ సర్పంచ్ భూక్య శ్రీను నాయక్శ్రీనివాస్ రెడ్డి, బదవత్ సుమన్, బొడ విక్కి, నరేశ్, మహేశ్ అరుణ్, తోట అఖిల్,బాన్నిషెట్టి వెంకటేష్, సెవల్,తదితరులు పాల్గొన్నారు...



## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి...



**జమ్మికుంట ఏప్రిల్ 5(నినాదం న్యూస్)** గురువారం సాయంత్రం ఒక గుర్తు తెలియని వ్యక్తి వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు జమ్మికుంట -ఉప్పల్ రైల్వేస్టేషన్ల మధ్య రైలు కింద పడి మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. మృతుని షర్ట్ పై కచిన్(kachin)టైలర్ హన్మకొండ అనే లేబుల్ ఉందని అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. తెలుపు ఫుల్ షర్ట్ పై బ్రౌన్ గీతల డిజైన్ కలదని బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. శవాన్ని జమ్మికుంట గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీలో భద్రపరిచినట్లు ఎవరికైనా ఏమైనా వివరాలు తెలిసినచో రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నేటి రైతు దీక్షను విజయవంతం చేయండి.

**హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర ఆదేశాల మేరకు నేడు నిర్వహించబోయే రైతు దీక్షను విజయవంతం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం హుజరాబాద్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేస్తున్న రైతు దీక్షకు నియోజకవర్గ పరిధిలోని బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైతులపై కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలిగేలా రైతు దీక్ష ఉండాలని నియోజకవర్గంలోని టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు భారీ ఎత్తుగా ఉదయం 10 గంటల వరకు హుజరాబాద్‌లోని తన నివాసం వద్దకు రావాలని తెలిపారు.

## జగ్జీవన్ రావుకు భారతరత్న ఇవ్వాలి

**రజక సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్**



**కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్)** శుక్రవారం తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని పురస్కరించుకుని రజక సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మాట్లా డుతూ, స్వతంత్ర సమయోధుడిగా సంఘ సంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావానికి విశేష సేవలు అందించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయాల కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆ గొప్ప యోధుడికి నమస్కమాంజలు అర్పిస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కుమార్తె మీరా కుమారి పాత్ర మరువలేని ఆయన అన్నారు ఆయన కలలు కన్నా స్ఫూర్తితో ముందుకు పోవాలన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి శంకర్ పైడి కొమురయ్య రాచకొండ నరేష్ రాపాల శంకర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల బస్టాండ్ లో నగల అపహరణ



**జగిత్యాల, ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** జగిత్యాల కొత్త బస్టాండ్ లో శుక్రవారం 15 తులాల బంగారు నగలు అపహరణకు గురైంది. మెట్పల్లి కి చెందిన మంగరాణి తన కూతురుతో బీర్పూర్ లో జరిగిన ఒక శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో జగిత్యాల కొత్త బస్టాండ్ లో బస్సు కోసం నిరీక్షిస్తుంది. ఈ క్రమంలో నగలు అపహరణకు గురైనట్లు గుర్తించిన బాధితురాలు వెంటనే జగిత్యాల టౌన్ పోలీసులకు సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్, ఎస్ ఐ నరేష్ లు జగిత్యాల కొత్త బస్టాండ్ కు చేరుకుని బస్ స్టాండ్ సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించారు. అనంతరం బాధితురాలి నుండి ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేస్తున్నారు.